ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 100
పేజీలు : 3
ఆదివారం, డిసెంబర్ 21, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఖమ్మంలో ఆర్టిఏ ఆఫీసులో ఏసీబీ దాడులు..

### -70 వేల నగదు 15 మంది ఏజెంట్లు అదుపులోకీ



**టి మీడియా,డిసెంబర్ 20,ఖమ్మం:** రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా రవాణా శాఖ కార్యా లయం ఆవరణలో 15 మంది పలువురు ప్రైవేటు వ్యక్తులను ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏజెంట్ల దగ్గర నుంచి సుమారు 70,000 నగదును, పలు డాక్యుమెంట్స్ తో పాటు ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్ కార్డును ఏసిబి అధికా రులు స్వాధీనం చేసుకున్నారు. రవాణా శాఖ కార్యాలయంలోని లాప్ టాప్, మొబైల్స్, పలు డాక్యుమెంట్లను స్వాధీ నం చేసుకున్నారు.ఆ శాఖ అధికారులను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు వాళ్ళు చేయాల్సిన పనికి లంచం డిమాండ్ చేస్తే ఏసీబీకు ఫిర్యాదు చేయాలని ఏసిబి డీఎస్పి రమేష్ సూచించారు. ప్రజల్లో అవేర్నెస్ కోసం డిసెంబర్ 3 నుంచి 9 వరకు అవినీ తి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవా లు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే 24 గంటల టోల్ ఫ్రీ నెంబర్ 1064 ఫిర్యాదు చేయాలని డి.ఎస్.పి విజ్ఞప్తి చేశారు.

# షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు

### -మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### -సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులపై దృష్టి

**టి మీడియా, డిసెంబర్ 19 , ఖమ్మం:**నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షించారు.ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హెూటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రిబ్యూనల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు 3 బ్లాక్ లలో, గర్ల్స్ హాస్టల్, ప్రిన్సిపాల్ భవనం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టాలని, వీటిని జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 49 శాతం



మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, నాగార్జున సాగర్ కాల్వ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు ప్రాధాన్యత ప్రకారం మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 66 కోట్లతో మంజూరు చేసిన పనులు ఎటువంటి గ్యాప్స్ లేకుండా మార్చి 2026 నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలని అన్నారు. మంచుకొండ రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎన్.ఎస్.పి. భూముల బదలాయింపు, డ్రైయిన్ నిర్మాణ డిజైన్ ఆమోదం పనులు రాబోయే కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించేలా చూడాలని నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో విజ్ఞప్తి చేశారు. పాలేరు లింకు కెనాల్ కు నీరు వచ్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13,14, 15,16 పనులు జరగాలని అన్నారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించి 9 నెలలో పూర్తి చేయాలని, అదే సమయంలో ప్యాకేజీ 16 పాలేరు లింక్ కెనాల్ పెండింగ్ 4 కిమి పనులు, ప్యాకేజీ 13, 14 అటవీ క్లియరెన్స్ సాధించి ఆ పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం 101 కిలో మీటర్ల వరకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కోట్ల రూపాయలు సీతారాం ఎత్తిపోతల పథకం క్రింద ఖర్చు చేశామని, డబ్బులు వృధా కాకుండా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి స్పష్టం చేశారు.నగరంలో మార్కెట్ చుట్టూ 4 లైన్ రోడ్డు ఉండాలని, మార్కెట్ యార్డులో విస్తరణ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని,

మిగతా 3లో

## రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిది

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్




**టీ మీడియా, డిసెంబర్ 20, భద్రాద్రి కొత్తగూడెం:** భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కేవలం న్యాయస్థానాలకు, న్యాయవాదులకు మాత్రమే కాకుండా ప్రతీ ఒక్క పౌరునిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు. సమసమాజ స్థాపన, సమానత్వం, సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఐఎల్పీఏ జాతీయ అధ్యక్షురాలు కె.సుజాత చౌదంతి అధ్యక్షతన నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్పీఏ) తెలంగాణ రాష్ట్ర ఐదవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాకుండా, దేశ ప్రజల జీవన విధానాన్ని దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని అన్నారు. సమాన హక్కులు, మానవగౌరవం, స్వేచ్ఛ,సోదరభావం వంటి విలువలను ప్రజలందరికీ అందించాలనే సంకల్పంతో రాజ్యాంగం రచించబడిందని వివరించారు.రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పునాదులుగా నిలుస్తున్నాయని,వాటిని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నేటి కాలంలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఈ దిశగా ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు న్యాయవాదుల మధ్య చర్చకు, ఆలోచనలకు, మార్గదర్శకత్వానికి దోహదపడతాయని జిల్లా జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన ఐఎల్పీఏ తెలంగాణ యూనిట్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, న్యాయవాదుల హక్కులు, సమస్యలు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# సిరి గోల్డ్ బురిడీ


### -సిసిఎస్‌లో భాధితులు పిర్యాధు

### కావాలని అసత్య ప్రచారాలు:కుసంపూడి

**టి మీడియా,డిసెంబర్ 20,ఖమ్మం ప్రతినిధి :** నమ్మకం పెట్టుబడిగా,మహిళలు నుండి బంగారు వ్యాపారులు గ చేస్తా అంటూ.కోట్లు కాజేసి చేతులెత్తేసాడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి బిజెపి నేత కుసంపూడి రవీంద్ర.హైదరాబాద్ ఉప్పల్ లో "సిరి గోల్డ్ మర్చంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ "ఏర్పాటు చేసాడు. ఆయన తన సంస్థ పిర్యాదు విభాగం అంటూ ఏర్పటు చేసిన ఫోన్ నంబర్ లు ఎత్తక పోవటం తో అనుమానం వచ్చి డిపాజిట్ దారులు విచారించగ మోసం అని తేలింది.దీంతో పోలీస్ ని ఆశ్రఇంచారు.సత్తుపల్లి మండలం తుంబూరు కు చెందిన రవీంద్ర కి స్థానికంగా బట్టలు షాప్ ఉండేది.ఒకప్పుడు కాంగ్రెస్ కి చెందిన ఆయన బిజెపి లో చేరి అక్కడి పెద్దలు తో వచ్చిన పరిచయాలు తో మోసానికి తెరాలేపాడు.

**చైర్మెన్ వాయిస్ అంటూ..**






చైర్మన్ వాయిస్

మధ్యతరగతి సమాజాన్ని ముఖ్యంగా మహిళలను బంగారు వ్యాపారులుగా చేసి, వారిని లక్షాధికారులుగా మార్చే లక్ష్యంతో సిరి గోల్డ్ మర్చంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపించబడింది.

**-రవీంద్ర కుసంపూడి**

(చైర్మన్, సిరి గోల్డ్ మర్చంట్స్ ప్రైవేట్ లిమిటెడ్)

మిగతా 3లో

# పేదల బియ్యం బజార్‌కు తరలింపు

## ఎర్రుపాలెం లో బట్టబయలు



**టి మీడియా, డిసెంబర్ 20, ఎర్రుపాలెం :** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం నరసింహాపురం గ్రామంలో అక్రమ రేషన్ బియ్యం రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని ప్రభుత్వ రేషన్ షాప్ నుంచి సుమారు 25 క్వింటాల బియ్యాన్ని అక్రమంగా వాహనంలో తరలిస్తున్న సమయంలో నిన్న శుక్రవారం రాత్రి అప్రమత్తమైన గ్రామస్తులు ఆ వాహనాన్ని అడ్డుకుని నిలిపివేశారు.నిన్న శుక్రవారం రాత్రి రేషన్ దుకాణం వద్ద నుంచి అనుమానాస్పదంగా బియ్యం లోడుతో బయలుదేరిన వాహనాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి వాహనాన్ని ఆపారు. ప్రభుత్వ పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించేందుకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ అక్రమ బియ్యం రవాణా వెనుక రేషన్ డీలర్ షేక్ జాని మియా ఉన్నాడని, ఆయనే రేషన్ బియ్యాన్ని బయట మార్కెట్‌లో అమ్ముతున్నాడనే ఆరోపణలు గ్రామంలో తీవ్రంగా వినిపిస్తున్నాయి. పేదలకు అందాల్సిన బియ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని పరిశీలించారు. వాహనంలో ఉన్న బియ్యం రేషన్ బియ్యమేనని ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలుస్తోంది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు నమోదు చేసి, బియ్యం ఎవరి ఆదేశాల మేరకు తరలిస్తున్నారు, దీనిలో డీలర్ పాత్ర ఎంతవరకు ఉందనే అంశాలపై విచారణ చేపట్టారు. అలాగే సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులకు కూడా సమాచారం అందించినట్లు సమాచారం.అక్రమ రేషన్ బియ్యం రవాణాతో పేదల హక్కులు హరించబడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో జిపి వర్కర్ ఇల్లు దగ్ధం

## పరిశీలించిన తహసిల్దార్ శ్రీనివాస్



**టి మీడియ, డిసెంబర్ 20, ఇనుగుర్తి:**షార్ట్ సర్క్యూట్ కు గురై పూరిల్లు దగ్ధమైన ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇనుగుర్తి గ్రామపంచాయతీ లో సఫాయి వర్కర్ గా పనిచేస్తున్న పుర్రం బిక్షం పూరిగుడిసెకు ఉండబడిన విద్యుత్ వైరు ప్రమాదవశాత్తు శనివారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కు గురైంది. ఇంట్లో మానసిక అనారోగ్య స్థితిలో ఉన్న బిక్షం చిన్న కుమారుణ్ణి చుట్టుపక్కల వారు గమనించి హుటాహుటిన బయటకి తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలు మంచాలతో సహా ఇతర సామాగ్రి కాలిపోయాయి.వీటి విలువ సుమారు 25వేలు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి ఉండబడిన గుడిసె సైతం ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం తక్షణమే ఆదుకొని,ఇల్లు మంజూరీ చేయాలని బాధిత కుటుంబంతోపాటు,పలువురు కోరుతున్నారు.తాసిల్దార్ శ్రీనివాస్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ బషీర్ తో కలిసిదద్దమైన ఇంటిని సందర్శించి పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.నివేదికను ఉన్నతాధికారులకు పంపి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు.

### షెడ్యూల్ ప్రకారం...

షెడ్డుల నిర్మాణం ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్ చుట్టు ఆక్రమణలను తొలగించి ప్రజలకు పరిహారం అందేలా చూడాలని అన్నారు. అకాల వర్షం కురిసిన మిర్చి బస్తాలు తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.రఘునాథపాలెంలో చేపట్టిన స్వామి నారాయణ విద్యాసంస్థలు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని మంత్రి కోరారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ భూమి అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భూములకు ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖిల్లా రోప్ వే నిర్మాణం పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, పర్యాటక ప్రాంతంగా రోజుకు కొన్ని వేల మంది ఖిల్లాను సందర్శిస్తారని, కేబుల్ స్ట్రెంత్, బేస్మెంట్ దృఢంగా ఉండాలని, పనులను థర్డ్ పార్టీతో ఆడిట్ చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి బిల్లులు సమర్పించిన 24 గంటల వ్యవధిలో క్లియర్ చేస్తున్నామని, నిధుల కొరత లేనందున ఏజెన్సీలో నిర్మాణ పనులను నాణ్యతతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వైద్య కళాశాల నిర్మాణంలో బాయ్స్ హాస్టల్ కోసం 30 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3 కోట్లు, ఇతర నిర్మాణాలలో ఉన్న కొన్ని మార్పుల కోసం మంజూరు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను ప్రతిబింబించిన స్మార్ట్ కిడ్జ ఇన్స్పైర్-2025

## అబ్బురపరిచిన బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు





**టి మీడియా, డిసెంబర్ 20, ఖమ్మం:**స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఇన్స్పైర్ సృజనాత్మకతను ప్రతిబింబించాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ ఇన్స్పైర్లో ఎగ్జిబిట్స్ అబ్బురపరిచాయి. అణువు నుంచి అంతరిక్షం దాకా బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు వారిలో దాగివున్న సృజనకు దర్పణం పట్టాయి. విజ్ఞాన శాస్త్రంలోని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఆరోగ్యం, రవాణా మార్గాలు, అంతరిక్షం, సూర్య కుటుంబం,ప్రజల జీవన విధానం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సోలార్ ఎనర్జీ, గ్లోబల్ వార్మింగ్, నదులు, అడవుల ప్రస్థానం తదితర విభాగాలలో 200 కి పైగా సైన్స్ నమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. తాము ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ వివరాలను విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా వివరించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ఇన్స్పైర్లో హైడ్రో ఎలక్ట్రిక్ ఎనర్జీ ఎగ్జిబిట్ ను చింతనిప్పు అభయ్ కృష్ణ, కార్బన్ ప్యూరిఫికేషన్ ఎగ్జిబిట్ ను ఎం కార్తికేయ, రైన్ డిటెక్టర్ ను జి ఆద్య, వేస్ట్ మేనేజ్మెంట్ ఎగ్జిబిట్ ను పి పవిత్ర, థర్మల్ పవర్ స్టేషన్ ఎగ్జిబిట్ ను పి ప్రణీత శ్రీ, సాటిలైట్ కమ్యూనికేషన్ ఎగ్జిబిట్ ను హెచ్ .యశస్విని విశేషంగా ఆకట్టుకున్నాయి. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను టీ మనీష్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ఎగ్జిబిట్ ను బీ.రుత్విక్, హైడ్రోపోనిక్స్ ఎగ్జిబిట్ ను కే క్రాంతి సుదీక్ష, స్మార్ట్ అగ్రికల్చర్ ఎగ్జిబిట్ ను బి పునర్వి, గ్లోబల్ వార్మింగ్ ఎగ్జిబిట్ ను బి విశ్వకార్తిక్, వాటర్ కన్జర్వేషన్ ఎగ్జిబిట్ ను ఆర్ మోక్షిత్ కృష్ణ, గ్రీన్ ఎనర్జీ ఫ్యూషన్ టి. అభిరామ్ రెడ్డి, సోలార్ సిస్టం ఎగ్జిబిట్ ను ఎం దియ, డ్రిప్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను వీ నిహిత కుమార్, ఆర్గాన్ సిస్టం ఎగ్జిబిట్ ను బి యక్షిత్, ఎస్.కె జునైడ్, నాచురల్ క్లమిటీస్ ఎగ్జిబిట్ ను ఎన్ జస్విన్ ప్రసాద్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ డి వేదాంశ, సోలార్ పవర్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను కె సత్య వర్ధన్, ట్రాన్స్పోర్టేషన్ ఎగ్జిబిట్ ను డీకే . మూబిన్ అలీ, టైప్స్ ఆఫ్ పొల్యూషన్ ఎగ్జిబిట్ ను శ్రీకృతి , హేమాన్ష్ ఫుడ్ ఫ్రమ్ ఫామ్ టు టేబుల్ ఎగ్జిబిట్ ను వై ఆద్య, ఖమ్మం సిటీ ఎగ్జిబిట్ ను బి. నిహాల్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఎగ్జిబిట్ ను కె దక్షిణ్య, జాహ్నవి, ఎర్త్వేక్ అలారం ఎగ్జిబిటును ఎస్ శన్విక, పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను అనుష మేఘన, అర్జున్ దేవ్, స్మార్ట్ సిటీ ఎగ్జిబిట్ ను ఎం. ప్రణవ్ తదితర ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత స్మార్ట్ కిడ్జ ఇన్స్పైర్ ను యువ నాయకుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదిగి సమాజానికి సేవలు అందించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ పాఠశాల లో అంత పెద్ద ఎత్తున సైన్స్ ఎగ్జిబిషన్లో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు. స్మార్ట్ కిడ్జ కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులతో సైన్స్ ఇన్స్పైర్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ఇన్స్పైర్ ను విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తిలకించి చిన్నారులకు అభినందనలు తెలిపారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు యూనిఫామ్‌లు

**టి మీడియా,డిసెంబర్ 20, వైరా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామానికి చెందిన, వైరా ఎస్ఐ పుష్పాల రామారావు, కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రులు దివంగత పుష్పాల జగన్నాథం, ఇందిరమ్మల జ్ఞాపకార్థం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం యూనిఫామ్‌లు ఉచితంగా అందించారు. మొత్తం 70 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ నవీన జ్యోతి తమ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కావాలని విజ్ఞప్తి చేయగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్‌లు అందించనట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భముగా తాము అడిగిన వెంటనే యూనిఫామ్‌లు అందించిన ఎస్ఐకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

# టెస్రా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్ఐ ప్రసాద్



**టి మీడియా,డిసెంబర్ 20, ఖమ్మం రూరల్ :** తెలంగాణ స్టేట్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టెస్రా) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రూరల్ మండల తాసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఎన్నికయ్యారు. శనివారం ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో టీఎన్జీవోస్ అనుబంధ శాఖల అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అందులో భాగంగానే జిల్లా కమిటీ ఎన్నిక కావడం జరిగింది. ఈ కమిటీలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ఐ ప్రసాద్ తో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డీటీ రవీందర్, సంఘం జిల్లా కోశాధికారిగా మరో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రాంతికి చోటు దక్కింది. ట్రెసా జిల్లా కమిటీలో చోటు దక్కించుకున్న పలువురు మండల అధికారులకు తాసీల్దార్ పి.రాంప్రసాద్ పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సీనియర్ అకౌంటెంట్ గా లెనిన్ కుమార్

**-3 ప్రభుత్వ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత**



**టి మీడియా,డిసెంబర్ 20,ఖమ్మంరూరల్:**ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన గడ్డిమీది లేనిన్ కుమార్ సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక అయ్యారు. గడ్డిమీది లెనిన్ కుమార్ ప్రస్తుతం గ్రూప్ 4 అధికారి జూనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కారేపల్లిలో ఫారెస్ట్ బీట్ అధికారిగా విధులు నిర్వహించారు. ఫారెస్ట్ బీట్ అధికారిగా గ్రూప్ 4 జూనియర్ అకౌంటెంట్ గా పరీక్షల్లో ఎంపికైన లెనిన్ కుమార్ నేడు గ్రూప్ 3 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక కావడం జరిగింది.

# యస్.బి.ఐ.టి. లో మేనేజ్మెంట్ స్వాగత వేడుకలు






**టి మీడియా, డిసెంబర్ 20, ఖమ్మం :** ప్రతి రంగంలో, వ్యాపారంలో కీలకంగా నిలిచేది మేనేజ్మెంట్ విభాగమేనని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్థిక వ్యవహారాలపై ప్రణాళిక లేకపోవటం వల్ల ఎందరో ఉద్యోగస్తులు కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు అభిప్రాయపడ్డారు. మేనేజ్మెంట్ విద్యార్థులుగా ఆర్థిక సంబందమైన వ్యవహారాలపై నిర్దిష్ట వైఖరి కలిగి ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ విద్యతో పాటు మేనేజ్మెంట్ కోర్సులకు కూడా డిమాండ్ ఉందని, అకౌంట్స్, హెచ్. ఆర్., మార్కెటింగ్, ఫైనాన్స్ రంగాలలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు బ్యాంకింగ్,వ్యాపార రంగాలలో సైతం మేనేజ్మెంట్ విద్యార్థుల కొరత ఉందని, సరైన ప్రణాళిక కలిగి ఉంటే అవకాశాలు వాటంతట అవే దరిచేరతాయని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య సూచించారు.తమ కళాశాలలో మేనేజ్మెంట్ కోర్సులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణను ఇస్తూ టీమ్ లీడర్స్ గా ఎదిగేందుకు తర్ఫీదును ఇస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు యూనివర్సిటి స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారని ఆయన గుర్తు చేసారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యమ్.బి.ఎ. విభాగ అధిపతి డా? పి. రామకృష్ణ, కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.